మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
శుక్రవారం , ఆగస్టు 28, 2026
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY
https://epaper.prajavaani.net

ప్రజావాణి ఎప్పటి వార్తలు అప్పుడే... 5 PM



- రేవంత్ రెడ్డిపై కొండా సురేఖ కుమార్తె వ్యాఖ్యలతో తీవ్ర వివాదం
- కొండా సురేఖపై వేటు వేస్తారంటూ జోరుగా ప్రచారం
- రాఖీ పండుగ సందర్భంగా రేవంత్ నివాసానికి వెళ్లిన కొండా సురేఖ

## రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన కొండా సురేఖ, సీతక్క

రక్షా బంధన్ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో పండుగ వాతావరణం నెలకొంది. మంత్రులు కొండా సురేఖ, సీతక్క కలిసి సీఎం నివాసానికి వెళ్లి ఆయనకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా, ఇటీవల పరకాల నియోజకవర్గం కేంద్రంగా చెలరేగిన తీవ్ర రాజకీయ వివాదం, కుమార్తె సుస్మిత వ్యాఖ్యల దుమారం తర్వాత మంత్రి కొండా సురేఖ నేరుగా ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లడం రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.ఈ వివాదానికి ప్రధాన కారణం ములుగు, పరకాల ప్రాంతాల్లో ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్న అధికారిక కార్యక్రమాలకు వరంగల్ జిల్లాకు చెందిన మంత్రి కొండా సురేఖ హాజరుకాకపోవడమే. స్థానిక పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డితో సురేఖ వర్గానికి తీవ్ర విభేదాలు ఉన్నాయి. వచ్చే ఎన్నికల్లో రేవూరిని భారీ మెజార్టీతో గెలిపించాలని సీఎం కోరడంతో, ఆయనకే మళ్లీ టికెట్ అనే సంకేతాలు వెళ్లాయి. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన కొండా సురేఖ కుమార్తె సుస్మిత గీసుకొండలో ప్రత్యేక సభ పెట్టి సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రేవూరిలపై తీవ్రస్థాయిలో విమర్శలు చేయడంతో పాటు రాబోయే ఎన్నికల్లో తాను పరకాల నుంచే పోటీ చేస్తానని ప్రకటించారు.సీఎంపై నేరుగా జరిగిన ఈ విమర్శలను కాంగ్రెస్ అధిష్ఠానం తీవ్రంగా పరిగణించి పీసీసీ క్రమశిక్షణ కమిటీ ద్వారా కొండా సురేఖకు నోటీసులు జారీ చేసింది. అయితే తన కుమార్తె చేసిన కామెంట్లకు తాను బాధ్యురాలిని కానని సురేఖ వివరణ ఇచ్చినప్పటికీ, ఆమెపై కేబినెట్ నుంచి వేటు పడే అవకాశం ఉందనే ఊహాగానాలు జోరుగా సాగాయి. ఇలాంటి తీవ్ర ఉత్కంఠ వాతావరణంలో, రాఖీ పండుగ సందర్భంగా కొండా సురేఖ నేరుగా సీఎం నివాసానికి వచ్చి రేవంత్ రెడ్డికి రాఖీ కట్టడం ద్వారా వివాదాలకు స్వస్తి చెప్పి రాజీ మార్గాన్ని ఎంచుకున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

### కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై
## బీఆర్ఎస్ 'పోరుబాట'



హైదరాబాద్, ఆగస్టు 28: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనపై పోరుబాటకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. (శుక్రవారం) పార్టీ శ్రేణులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన మాజీ మంత్రి.. నేతలకు దిశానిర్దేశం చేశారు. సెప్టెంబర్ 2 నుంచి వారం రోజుల పాటు కాంగ్రెస్ మోసాలపై బీఆర్ఎస్ పోరుబాటకు సిద్ధమైంది. వారం రోజుల పాటు వినూత్న నిరసన కార్యక్రమాలను చేపట్టాలని, 420 హామీల అమలు వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించారు. వెయ్యి రోజులైనా నెరవేరని హామీలపై ప్రజలను చైతన్యవంతం చేయాలని, కాంగ్రెస్ హామీల వైఫల్యం, అవినీతిపై పోరాడాలని టెలికాన్ఫరెన్స్‌లో నేతలకు కేటీఆర్ నిర్దేశం చేశారు. సెప్టెంబర్1న తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ఛార్జ్‌షీట్‌తో బీఆర్ఎస్ ప్రజల్లోకి వెళ్లనుంది.రెండో తేదీ నుంచి వరుసగా కార్యక్రమాలుసెప్టెంబర్ 2ఆరు గ్యారెంటీల వైఫల్యంపై నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాలు 420 హామీల మోసాన్ని గుర్తుచేస్తూ భారీ ఫ్లెక్సీల ప్రదర్శనప్రజలకు బాకీ ఉన్న హామీలతో ఇంటింటికీ బాకీ కార్డుల పంపిణీ సెప్టెంబర్ 3వ్యవసాయ విధ్వంసంపై అన్ని నియోజకవర్గాల్లో రైతు సదస్సులుసాగునీరు, విద్యుత్, యూరియా, బీమా సమస్యలపై రైతులతో సమావేశాలుహైదరాబాద్‌లో 22ఏ నిషేధిత జాబితా భూముల సమస్యపై నిరసనలు

### రూ. 100 కోట్లతో చదలవాడ వద్ద
## 5 స్టార్ హోటల్



ప్రకాశం జిల్లా:ఏపీ మంత్రి నారా లోకేశ్ ప్రకాశం జిల్లా పర్యటన సందర్భంగా ప్రాంతీయ అభివృద్ధికి సంబంధించి ఒక కీలక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. ఒంగోలు పరిసర ప్రాంతమైన చదలవాడ వద్ద రూ. 100 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ప్రముఖ అంతర్జాతీయ బ్రాండ్ 'రాడిసన్' 5 స్టార్ హోటల్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ప్రసిద్ధ రవిశంకర్ గ్రూప్, రవిప్రియ హాస్పిటాలిటీస్ ఎల్ఎల్‌పీ సంస్థల సంయుక్త భాగస్వామ్యంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ ప్రతిష్టాత్మక హోటల్ రూపుదిద్దుకోనుంది.ఒంగోలు ప్రాంతంలో ఏర్పాటు కాబోతున్న మొదటి అంతర్జాతీయ బ్రాండెడ్ 5 స్టార్ హోటల్ ఇదే కావడం విశేషం. 151 విలాసవంతమైన గదులు, మల్టీ-క్యూసిన్ రెస్టారెంట్లు, ప్రీమియం బార్, లాంజ్, స్విమ్మింగ్ పూల్, స్పా, ఫిట్‌నెస్ సెంటర్ వంటి అత్యాధునిక సదుపాయాలతో దీనిని తీర్చిదిద్దుతున్నారు. అంతేకాకుండా, బిజినెస్ టూరిజం విస్తరణకు అనుగుణంగా 2,100 చదరపు మీటర్లకు పైగా విశాలమైన స్థలంలో భారీ బ్యాంకెట్ హాళ్లు, కాన్ఫరెన్స్ రూమ్‌లను ఏర్పాటు చేస్తున్నారు. జాతీయ రహదారి-16కి అత్యంత సమీపంలో రూపుదిద్దుకుంటున్న ఈ ప్రాజెక్ట్ వల్ల పారిశ్రామికవేత్తలు, వ్యాపార ప్రతినిధులు, పర్యాటకులకు మెరుగైన వసతులు అందుబాటులోకి రానున్నాయి.ఈ విలాసవంతమైన 5 స్టార్ హోటల్ రాకతో ఒంగోలు, దాని పరిసర ప్రాంతాల్లో హాస్పిటాలిటీ, టూరిజం, రవాణా, సేవా రంగాల్లో స్థానిక యువతకు పెద్ద ఎత్తున ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. శంకుస్థాపన కార్యక్రమం అనంతరం లోకేశ్ పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలతో ఆత్మీయంగా మమేకమయ్యారు. అభిమానులతో ఫొటోలు దిగుతూ, వారి నుంచి వినతులను స్వీకరించారు. రక్షా బంధన్ సందర్భంగా పలువురు మహిళా కార్యకర్తలు లోకేశ్‌కు రాఖీలు కట్టి తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

### ప్రయాణికులకు గుడ్‌న్యూస్.. రాష్ట్రవ్యాప్తంగా
## 5వేల స్పెషల్ బస్సులు

హైదరాబాద్ :రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఆగస్టు 27 గురువారం నుంచి ఆగస్టు 31 సోమవారం వరకు ప్రయాణికుల సౌకర్యార్థం 5,000 ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆగస్టు 26న మిలాద్-ఉన్-నబీ, ఆగస్టు 28న రాఖీ పౌర్ణమి, ఆగస్టు 30న ఆదివారం సెలవు రావడంతో పండుగకు ముందే ప్రయాణికుల రద్దీ ప్రారంభమవుతుందని మంత్రి తెలిపారు. అలాగే తిరుగు ప్రయాణాల రద్దీ ఆగస్టు 30 ఆదివారం మధ్యాహ్నం నుంచి ఆగస్టు 31 సోమవారం వరకు కొనసాగే అవకాశం ఉందన్నారు.గత ఏడాది రాఖీ పౌర్ణమి సందర్భంగా 4,760 ప్రత్యేక బస్సులను నడిపించగా, ఈ ఏడాది ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా 240 బస్సులను అదనంగా పెంచి మొత్తం 5,000 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు. గత ఏడాది




ప్రత్యేక బస్సుల ద్వారా సుమారు 3.68 కోట్ల మంది ప్రయాణికులు ప్రయాణించగా, అందులో 2.51 కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఉన్నారని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి కూడా ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రద్దీ ఉన్న ప్రాంతాలకు అదనపు బస్సులను అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. రాఖీ పౌర్ణమి, తిరుగు ప్రయాణాల రద్దీ నేపథ్యంలో అవసరమైన చోట అదనపు బస్సులను నడపడంతో పాటు ప్రయాణికుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. మహిళా ప్రయాణికులకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం యథావిధిగా కొనసాగుతుందని మంత్రి స్పష్టం చేశారు. పండుగ రద్దీ సమయంలో ఆర్టీసీ ఉద్యోగులు సమష్టిగా, ఓర్పుతో విధులు నిర్వహిస్తూ ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

### బీసీ, ఈబీసీ విద్యార్థులకు
## తెలంగాణ సర్కార్ గుడ్‌న్యూస్

హైదరాబాద్ : విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే బీసీ, ఈబీసీ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. మహాత్మా జ్యోతిబా పూలే ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ విడతలో మొత్తం 350 మంది విద్యార్థులను ఎంపిక చేయనున్నారు. ఇందులో 250 మంది బీసీ విద్యార్థులు, 100 మంది ఈబీసీ విద్యార్థులకు అవకాశం కల్పించనున్నారు.సెప్టెంబర్ 1 నుంచి దరఖాస్తులుసెప్టెంబర్ 1 నుంచి 30వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. అర్హత కలిగిన విద్యార్థులు నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. దరఖాస్తులను తెలంగాణ ఈ-పాస్ వెబ్‌సైట్ ద్వారా సమర్పించాల్సి ఉంటుంది. ఈ పథకం ద్వారా విదేశాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్, ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే విద్యార్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.5 లక్షల్లోపు ఉండాలి. దరఖాస్తుదారుల వయస్సు 35




సంవత్సరాల్లోపు ఉండాలి.గ్రాడ్యుయేషన్‌లో 60 శాతం మార్కులువిద్యార్థులు తమ గ్రాడ్యుయేషన్‌లో కనీసం 60 శాతం మార్కులు సాధించి ఉండాలి స్కోర్‌తో పాటు అవసరమైన స్కోర్ సాధించి ఉండాలి. విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనే లక్ష్యం ఉన్న బీసీ, ఈబీసీ విద్యార్థులకు మహాత్మా జ్యోతిబా పూలే ఓవర్సీస్ విద్యానిధి మంచి అవకాశాన్ని అందిస్తోంది.


### వైద్య పరీక్షల పేరుతో ప్రభుత్వం
## పెద్ద డ్రామా నడిపింది

- సింగరేణి కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తోందన్న కవిత



హైదరాబాద్ :కష్టపడి పనిచేసే సింగరేణి కార్మికుల సంక్షే మంపై కాంగ్రెస్ సర్కార్ తీవ్రమైన అలసత్వాన్ని ప్రదర్శిస్తోందని కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మెడికల్ బోర్డు ప్రక్రియను ఒక పెద్ద మొక్కుబడి డ్రామాగా మార్చేసి, అనారోగ్యంతో ఉన్న కార్మికుల జీవితాలతో ఆడుకుంటున్నారని విమర్శించారు. వైద్య పరీక్షల పేరుతో ప్రభుత్వం పెద్ద ఎత్తున డ్రామా నడిపిందని కవిత ఆరోపించారు. దాదాపు 120 మంది కార్మికులను మెడికల్ బోర్డు ముందుకు రప్పించి, అందులో కేవలం 12 మందిని మాత్రమే 'అన్‌ఫిట్' అని తేల్చడం కాంగ్రెస్ ప్రభుత్వ దారుణమైన వైఖరికి, అన్యాయానికి స్పష్టమైన నిదర్శనమని మండిపడ్డారు. అనారోగ్యంతో సతమతమవుతున్న కార్మిక కుటుంబాలకు ఊరటనిచ్చే ఉద్దేశం గానీ, వారికి భరోసానిచ్చే చిత్తశుద్ధి గానీ ఈ ప్రభుత్వానికి ఎంతమాత్రం లేదని అన్నారు.మెడికల్ అన్‌ఫిట్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతీ అర్హులైన కార్మికుడిని తక్షణమే అన్‌ఫిట్‌గా గుర్తించాలని, వారి వారసులకు కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలని స్పష్టం చేశారు. కంటితుడుపు చర్యలతో కార్మికుల చట్టబద్ధమైన హక్కులను కాలరాస్తే రాబోయే రోజుల్లో సిం గరేణి బొగ్గు గని క్షేత్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

## 'సర్' నోటీసుల కలకలం




కరీంనగర్: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ముసాయిదా జాబితాలో మ్యాపింగ్ చేయని, ఇతర వివరాలు సరిపోలని వారికి అధికారులు నోటీసులు జారీ చేస్తున్నారు. మ్యాపింగ్ ప్రకారంగా ఓటరు పేరు, తండ్రి పేరు గత జాబితాకు సరిపోలక పోవడం, తల్లితండ్రులతో అనుసంధానం చేసిన మరో సంతానంతో పోలిస్తే వయసు మధ్య తొమ్మిది నెలల కంటే తక్కువగా ఉండడం, తల్లితండ్రి వయసు మధ్య తేడా 50 ఏళ్లకు మించి ఉండడం, ఒకే వ్యక్తిని పలువురు తండ్రిగా పేర్కొనడం,ఇతర వివరాలకు తేడాలు ఉండడం, పొరపాట్లు, తప్పులు ఉన్న ఓటర్లకు నోటీసులు అందిస్తున్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి కావడంతో ఈనెల 10న ముసాయిదా జాబితాను విడుదల చేశారు. ముసాయిదా జాబితా ప్రకారంగా కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 2,68,214 మంది ఓటర్లు ఉన్నారు.

# సోదర భావానికి ప్రతీక రాఖీ పండుగ.



**మన ప్రజావాణి మెదక్ ప్రతినిధి ఆగస్టు 28.**



జిల్లా ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు.మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్‌రాఖీ పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు సోదర,సోదరీమణుల మధ్య ప్రేమానురాగాలు, అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను ప్రతి కుటుంబం ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# శుక్రవారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో




**కూకట్పల్లి గ్రామం ( ప్రజావాణి) ఆగస్టు 28 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.**

రాఖీపూర్ణిమ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కూకట్పల్లి ఎమ్మెల్యే కి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నా చెల్లెళ్ల అక్క తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక రాఖి అని కష్టసుఖాల్లో తోడునీడగా నీకండగా ఉంటానన్న భరోసా రాఖీపూర్ణిమ అర్ధమని ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఈ సందర్భంగా ఆడపడుచులందరికి ఆయన ఆశీస్సులు అందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళల రక్షణే మా భాద్యత

**- పసర ఎస్ఐ తాజుద్దీన్ కు రాఖీ కట్టిన మహిళలు**







**గోవిందరావుపేట (ప్రజావాణి):-**

పసర: అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకుని పసర పోలీస్ స్టేషన్ లో ఆత్మీయ వేడుక జరిగింది.పసర సబ్ ఇన్ స్పెక్టర్ ఎస్.కె. తాజుద్దీన గారికి పలువురు మహిళలు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.పోలీస్ స్టేషన్ లోని ఆయన ఛాంబర్లో ఈ కార్యక్రమం ఎంతో సంతోషకర వాతావరణంలో జరిగింది.మహిళలు ఒకరి తర్వాత ఒకరు ఎస్ఐ చేతికి ప్రేమతో రాఖీలు కట్టి సోదర భావాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ తాజుద్దీన్ మహిళలకు తోబుట్టువుగా అండగా ఉంటానని హామీ ఆడబిడ్డల రక్షణే తమ బాధ్యత అని, ఎలాంటి ఇబ్బంది వచ్చినా ధైర్యంగా స్టేషన్ కు రావచ్చని సూచించారు.అనంతరం మహిళలకు మిఠాయిలు తినిపించి, స్వయంగా కవర్లు అందజేసి ఆనందాన్ని పంచుకున్నారు.అక్కడే ఉన్న సిబ్బంది, స్థానికులు ఈ దృశ్యాన్ని చూసి హర్షం వ్యక్తం చేశారు.రాఖీ పండుగ అనేది కేవలం దారం కాదు, రక్షణకు ఇచ్చే మాట అని ఎస్ఐ అన్నారు.పసర మండలంలో మహిళలకు ఎల్లప్పుడూ భరోసాగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు ఎస్ఐ తాజుద్దీన్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. పోలీసులు – ప్రజల మధ్య ఇలాంటి ఆత్మీయ సంబంధాలు సమాజానికి ఎంతో అవసరమని పలువురు అభిప్రాయపడ్డారు. శ్రీకాంత్ ప్రజావాణి ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్

# 'మీ పేర్లు మేం చదవలేం' : చాయ్ తాగి - బిస్కెట్ తిని సాదాసీదాగా వెళ్లిపోయారు 'సర్



**హైదరాబాద్**ప్రత్యేక సమగ్ర సవరణ (సర్?) ప్రక్రియలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల ముసాయిదా జాబితాపై గురువారం జరిగిన గ్రామ సభలు సాదాసీదాగా ముగిశాయి. ప్రధానంగా హైదరాబాద్? నగరంలో మొక్కుబడిగా సమావేశాలు నిర్వహించారు. ఎన్నికల సంఘం ఓటర్ల పేర్లను చదివి వినిపించాలని ఆదేశించినా కానీ ఏ ఒక్క పోలింగ్ కేంద్రంలోనూ అధికారులు ఓటరు జాబితా చదవలేదు. అంతేకాదు కొన్ని సభల్లో ఫారాలను సైతం తీసుకుని రాలేదు. ఫొటోలు దిగి, చాయ్ తాగి, బిస్కెట్లు తిని వెళ్లిపోయారని పలువురు ఆరోపిస్తున్నారు.20 పోలింగ్ కేంద్రాలను కలిపి ఒకేచోట : రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 36,353 పోలింగ్ కేంద్రాల పరిధిలో సభలను నిర్వహించారు. ఈ సమావేశాల్లో కొన్ని ప్రాంతాల్లో 6, 7, 8 ఫారాలను అసలు తీసుకురాలేదు. కొన్ని ప్రాంతాల్లో ఓటరు నమోదు, సవరణ పత్రాలనూ పంపిణీ చేసినప్పటికీ వాటి గురించి వివరించలేదు. నిరక్షరాస్యులు, ఓటరు జాబితాలో పేరు చూసుకోవడం తెలియని వారిని ఉద్దేశించి కేంద్ర ఎన్నికల సంఘం వార్డు సభల నిర్వహణకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చింది. అయితే సమావేశంలో పాల్గొన్న అధికారులు ఓటర్లతో మీ పేర్లు మేము చదవలేం, జాబితాలో మీ పేరును మీరే చూసుకోండని సమాధానమిచ్చారు. ఈ సమస్యకు అసలు కారణం 20 పోలింగ్? కేంద్రాలకు ఒకేచోట సమావేశం నిర్వహించటమేనని అంటున్నారు.సర్? జాబితాలో ఓటర్ల చిక్కులు : ఉమ్మడి మహబూబ్?నగర్? జిల్లాలో పలుచోట్ల వలస కార్మికుల ఓట్లను ఏఎస్?డీడీ జాబితా కింద తొలగించారు. వాటికి సంబంధించిన వివరాలను ఈ సమావేశంలో వెల్లడించారు. ఇక గ్రేటర్? హైదరాబాద్?లోని జూబ్లీహిల్స్? నియోజకవర్గంలో ఓ వార్డు సభలో సమస్యలు ఎదురయ్యాయి. సుమారు 80 మంది ఓటర్లకు అన్?-మ్యాపింగ్? కింద నోటీసులు వచ్చాయి. 'మేము ఎస్?ఐఆర్?-2002 వివరాలనే అందులో నమోదు చేశాం. యాప్?లో సరిగా అప్?లోడ్? చేయకపోవడం వల్లే మాకు నోటీసులు అందాయి' అని బాధితులు మొర పెట్టుకుంటున్నారు.పాతబస్తీలో మరీ దారుణం : గ్రేటర్? హైదరాబాద్?లోని మూడు జిల్లాల్లో 10 వేల కేంద్రాలు ఉన్నాయి. కానీ 500 ప్రాంతాల్లోనే సమావేశాలు జరిగాయి. ఆ సమావేశాలు కూడా రెండు, మూడు గంటలు మాత్రమే కొనసాగాయి. ఓటర్లకు ఫారాలు సరిగ్గా పంపిణీ చేయకుండా శుక్ర, శనివారాల నుంచి నోటీసులపై విచారణ ప్రారంభిస్తుండటం అధికారుల నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతోంది. హైదరాబాద్?లోని పాత బస్తీలో మాత్రం మరీ దారుణ పరిస్థితి ఏర్పడింది. అక్కడ నోటీసుల పంపిణీ మూడంకెలకు మించలేదు.ఈఆర్వోకు చూపించాల్సిన 12 ధ్రువపత్రాలు ఇవే : ఒకవేళ మీకు సర్? నోటీసులు వచ్చినట్లయితే ధ్రువీకరణ కోసం కింది 12 పత్రాల్లో ఏదైనా ఒకదాన్ని చూపించాలి.1) 01-07-1987 ముందు ప్రభుత్వ సంస్థలు, బ్యాంకులు, తపాలా కార్యాలయాలు, ఎల్ఐసీ, స్థానిక సంస్థలు జారీ చేసిన గుర్తింపు పత్రాలు2) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పీఎస్‌యూ ఉద్యోగులు లేదా పెన్షనర్లకు జారీ చేసిన గుర్తింపు కార్డు లేదా పెన్షన్ చెల్లింపు ఉత్తర్వులు(పీపీవో)

3) విదేశాంగ శాఖ జారీ చేసిన పాస్‌పోర్టు

4) ప్రభుత్వం నిర్దేశించిన అధికారితో జారీ చేసిన బర్త్ సర్టిఫికెట్

5) అటవీ హక్కుల ధ్రువీకరణ పత్రం

6) క్యాస్ట్ సర్టిఫికెట్

7) గుర్తింపు పొందిన బోర్డులు, విశ్వవిద్యాలయాలు జారీ చేసిన మెట్రిక్యులేషన్ (ఎస్?ఎస్?సీ) లేదా ఇతర విద్యార్హత పత్రాలు

8) సంబంధిత అధికారి జారీ చేసిన శాశ్వత నివాస ధ్రువీకరణ

9) రాష్ట్ర ప్రభుత్వం లేదా స్థానిక సంస్థలు జారీ చేసిన కుటుంబ రిజిస్టర్ పత్రం

10) ఆధార్ కార్డు (కమిషన్ నిర్దేశించిన నిబంధనలు వర్తిస్తాయి)

11) ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా భూమి, ఇంటి కేటాయింపు ధ్రువీకరణ పత్రం

12) జాతీయ పౌర పట్టిక (ఎన్ఆర్‌సీ) (ఎక్కడైనా అమలులో ఉంటే)

# రాఖీకి 5 వేల 'స్పెషల్' బస్సులు - ప్రయాణికులతో కిక్కిరిసిన ప్రయాణ ప్రాంగణాలు




**హైదరాబాద్:** రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టీజీఎస్ ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఈ నెల 27వ తేదీ నుంచి 31వ తేదీ వరకు 5000 ప్రత్యేక బస్సులు నడిపిస్తున్నట్లు ఆర్టీసీ యాజమాన్యం ప్రకటించింది. గత ఏడాదితో పోల్చితే ఈసారి అదనంగా మరో 240 బస్సులను నడిపిస్తున్నామని స్పష్టం చేసింది. ప్రత్యేక బస్సుల్లో ఒకటిన్నర శాతం ఛార్జీలు అదనంగా వసూలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మహిళలకు మహాలక్ష్మి ఉచిత రవాణా సదుపాయాన్ని యథావిధిగా కొనసాగిస్తున్నామని ఆర్టీసీ యాజమాన్యం స్పష్టం చేసింది.5 వేల ప్రత్యేక బస్సులు : రాఖీ పండుగ సందర్భంగా ఆర్టీసీ బస్సులు రద్దీగా మారిపోయాయి. ప్రధాన ప్రయాణ ప్రాంగణాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్, దిల్ సుఖ్ నగర్, ఎస్సార్?నగర్ వంటి ప్రాంతాల నుంచి వెళ్లే బస్సులు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఈ నెల 27వ తేదీ నుంచి 31వ తేదీ వరకు 5 వేల ప్రత్యేక బస్సులను నడిపిస్తున్నట్లు ఆర్టీసీ యాజమాన్యం ప్రకటించింది. గత ఏడాది రాఖీ పౌర్ణమి సందర్భంగా 4,760 ప్రత్యేక బస్సులు నడపగా, ఈసారి మరో 240 బస్సులను అదనంగా ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ యాజమాన్యం స్పష్టం చేసింది. గత ఏడాది ప్రత్యేక బస్సుల్లో సుమారు 3.68 కోట్ల మంది ప్రయాణించగా, వారిలో 2.51 కోట్ల మంది మహిళలు ఉన్నారని అధికారులు తెలిపారు.టైమ్?కు బస్సు రాదాయే : ఇదిలా ఉండగా ఈ ప్రత్యేక బస్సులు సైతం ప్రయాణికుల అవసరాలకు సరిపోవడం లేదు. సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులు అనేక అవస్థలు పడుతున్నారు. బస్సులు తక్కువ, ప్రయాణికులు ఎక్కువ ఉండడంతో సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులు లేకపోవడంతో గంటల తరబడి బస్టాండ్లలో ఎదురు చూడాల్సి వస్తుందని వాపోతున్నారు. సొంతూళ్లకు వెళ్లే ఆడపడుచులు ప్రధాన బస్టాండ్లలో బస్సుల కోసం ఎదురు చూడడం కనిపించింది. దీంతో కొంతమంది ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. సమయానికి బస్సులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు రాఖీ పండుగ సందర్భంగా నడిపించే ప్రత్యేక బస్సుల్లో ఒకటిన్నర శాతం ఛార్జీలు పెంచడం పట్ల ప్రయాణికులు మండిపడుతున్నారు. సాధారణ ఛార్జీలనే వసూలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులు నడపాలి : రాఖీ పౌర్ణమి, ఆ తర్వాత శనివారం, ఆదివారం వరుస సెలవులు రావడంతో పండుగకు ముందుగానే ప్రయాణికుల రద్దీ మొదలవుతుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తిరుగు ప్రయాణాల రద్దీ ఆదివారం మధ్యాహ్నం నుంచి సోమవారం వరకు కొనసాగే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా బస్సులు నడిపించాలని అదిమొదలవుతుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,కారులను ఆదేశించారు. రద్దీ అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అవసరమైన చోట అదనపు బస్సులను అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. ప్రయాణికుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరాలకు అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు సూచించారు.మహిళలకు యథావిధిగా ఉచిత ప్రయాణాలు : మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం యథావిధిగా కొనసాగుతుందని ఆర్టీసీ యాజమాన్యం స్పష్టం చేసింది. పండుగ రద్దీ సమయంలో ఆర్టీసీ సిబ్బంది సమష్టిగా, ఓర్పుతో విధులు నిర్వహించి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి అధికారులను ఆదేశించారు. రాఖీ సందర్భ ంగా సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకునేలా టీజీఎస్ ఆర్టీసీ అన్ని చర్యలు చేపట్టిందన్నారు. ప్రయాణికులు ఆర్టీసీ బస్సులను వినియోగించుకుని సురక్షితంగా ప్రయాణించాలని ఆయన సూచించారు.

# సెప్టెంబరు 1 నుంచి.. దానాపూర్ - బెంగళూరు రైలు




వరంగల్: దానాపూర్ (బిహార్), బెంగళూర్(కర్ణాటక) వెళ్లే వరంగల్ వాసులకు శుక్రవారం రైల్వేశాఖ శుభవార్త చెప్పింది. దానాపూర్-బెంగళూర్ మార్గంలో పెరుగుతున్న రద్దీని తగ్గించడంతోపాటుగా ప్రస్తుతం ప్రత్యేక రైళ్లుగా నడుస్తున్న దానాపూర్-బెంగళూర్-దానాపూర్ రైళ్లను రైల్వేశాఖ డెయిలీ రైళ్లుగా అప్‌గ్రేడ్ చేయడంతో వరంగల్ నుంచి దానాపూర్, బెంగళూర్‌కు ప్రతీ రోజు రైలు సదుపాయం సెప్టెంబరు 1 నుంచి ప్రయాణికు లకు అందుబాటులోకి వస్తోంది.దానాపూర్-బెంగళూర్ మధ్య నడిచే దానాపూర్- బెంగళూర్ ఎక్స్‌ప్రెస్ (రైలు నెంబర్ 22365) సెప్టెంబరు 1న మధ్యాహ్నం 2.45 గంటలకు దానాపూర్ నుంచి బయలుదేరి 2వ తేదీ రాత్రి 7గంటలకు వరంగల్ చేరు కుని 7.02 గంటలకు బయలుదేరి విజయవాడ మీదు గా 3న మధ్యాహ్నం 2.30 గంటలకు బెంగళూర్ చేరుకుంటుంది. అలాగే సెప్టెంబరు 3న రాత్రి 11.30 గంటలకు బెంగళూర్ నుంచి బయలుదేరే బెంగళూర్-దానాపూర్ ఎక్స్‌ప్రెస్ (22366) 4న సాయంత్రం 6.18 గంటలకు వరంగల్ చేరుకుని 2 నిమిషాల అనంతరం 6.20 గంటలకు బయలుదేరి విజయవాడ మీదుగా 5న అర్ధరాత్రి 12.15 గంటలకు దానాపూర్ చేరుకుంటుంది.దానాపూర్-బెంగళూర్ ఎక్స్‌ప్రెస్(22365) ప్రతీరోజు విజయవాడ వైపు(బెంగళూర్) రాత్రి 7 గంటలకు ఉంటుంది. అలాగే బెంగళూర్ – దానాపూర్ ఎక్స్‌ప్రెస్(22366) ప్రతీ రోజు బల్లార్ష వైపు(దానాపూర్) సాయంత్రం 6.18 గంటలకు ఉంటుంది. ఈ డెయిలీ రైలు దానాపూర్, ఆరా, బక్సర్, పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జంక్షన్, ప్రయాగ్‌రాజ్ చీయోకి, సాత్నా, జబల్‌పూర్, ఇటార్సీజంక్షన్, నాగపూర్ జంక్షన్, సేవాగ్రామ్, చంద్రాపూర్, బల్లార్ష, వరంగల్, విజయవాడ,ఒంగోలు, గూడూరు, పెరంబూరు, కాట్పాడి, జోలార్‌పేట్ జంక్షన్, బంగార్‌పేట్, వైట్‌ఫీల్డ్, బెంగళూర్ రైల్వేస్టేషన్‌లలో ఆగుతుందని రైల్వే అధికారులు తెలిపారు. దానాపూర్ నుంచి బెంగళూర్ ఈ రైలు ప్రయాణం మూడు రోజులు ఉండనుంది. ఈ రైలులో సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ, స్లీపర్, జనరల్ కోచ్‌లు ఉంటాయని, ప్రయాణికులు ఈ రైళ్లను వినియోగించుకోవాలని దక్షిణమధ్య రైల్వే ముఖ్య ప్రజాసంబంధాల అధికారి శ్రీధర్ తెలిపారు.

Printed, Published and Owned by **RAYINIPATLA KUMARASWAMY**, Printed at **RAMANI WEB OFFSET PRINTERS**, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : **RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS**, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. **RNI NO:TGTEL/25/A5443** Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com